సంక్షేమ ప్రదాత వైఎస్సార్

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు
- మహానేత రాజన్నకు మనసారా నివాళి
- పార్టీ ఆధ్వర్యంలో వాడవాడలా సేవా కార్యక్రమాలు



24వ వార్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సాడి పద్మారెడ్డి, పార్టీ శ్రేణులు



ధర్మానగర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు, పేడాడ రమణికుమారి, కటుమూరి సతీష్, పార్టీ నాయకులు

సీతంపేట: దివంగత ముఖ్యమంత్రి, సంక్షేమ ప్రదాత, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించి, మనసారా నివాళులర్పించారు. 25వ వార్డు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బోగవిల్లి గోవింద్ ఆధ్వర్యంలో సీతంపేట కూడలిలో పేద మహిళలు, కూలీలకు చీరలు, అల్పాహారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఉత్తర సమన్వయ కర్త కె.కె.రాజు భవన నిర్మాణ కార్మికులకు అల్పాహారం వడ్డించి చీరలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి 108, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే ఆదర్శంగా నిలిచి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అదే స్ఫూర్తితో సంక్షేమ, అభివృద్ధి పాలన అందించి, ఎన్నికల హామీల్లో 99 శాతం అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. ముందుగా మహానేత చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, మాజీ కార్పొరేటర్ ముర్వల పోలారావు, సీనియర్ నాయకులు అంబటి శైలేష్, ముర్వల సంతోష్, నూకరాజు, యం.సునీల్, పోతిన హరి, గుదేరాజు, కొమ్ము నాగు, అప్పలరాజు, సూరిబాబు, పప్పు ప్రసాద్, అశోక్, శంకర్, బోర గోవింద పాల్గొన్నారు.

పాపా హోంలో చిన్నారులకు అల్పాహారం

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 14, 24, 42 వార్డుల్లో మహానేత వైఎస్సార్‌కు సేవా కార్యక్రమాల ద్వారా నివాళులర్పించారు. 55వ వార్డు కార్పొరేటర్ కె.వి.ఎన్.శశికళ ఆధ్వర్యంలో సీతమ్మధారలోని పాపా హోంలో చిన్నారులకు అల్పాహారం అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు చేతుల మీదుగా పిల్లలకు అల్పాహారం వడ్డించారు. కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్ రాజు, వార్డు అధ్యక్షుడు బల్ల శ్రీనివాస్, ఎ.సునీల్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

42వ వార్డు జగన్నాథపురం ప్రియదర్శిని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పార్టీ వార్డు అధ్యక్షుడు భీశెట్టి ప్రసాద్ చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజు పాత్రుడు, సయ్యద్ రియాజ్, మానేపల్లి వెంకటేశ్వరరావు, కంచు వెంకటరమణమూర్తి, బడుకొండ నాగమణి, మునకల స్వర్ణకుమారి, సబ్బి నూకరాజు, ప్రసాద్, బోర శ్రీనివాస్, మల్ల సత్యనారాయణ, లోకేష్, సీతారామ్, శీల గణేష్, నాని, ఎండీ ఇషాక్ వల్లి, కనకమహాలక్ష్మి, జయమ్మ, కోకిల, వెన్నెల కృష్ణవేణి, లక్ష్మీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వితరణ

24వ వార్డు నక్కవానిపాలెం క్రాంతినగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, పార్టీ వార్డు అధ్యక్షుడు గుడ్ల అశోక్‌కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సేవలను సాడి పద్మారెడ్డి కొనియాడారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుజ్జు నానాజి, దల్లి గురుమూర్తి, జొన్నలగడ్డ చిన్న, ఉదయ్, బీఎస్ఎస్ రెడ్డి, రోహిత్, రామారావు, అప్పలనాయుడు, మధు, వినయ్, ప్రవీణ్, గిరి, సీత కుమారి, శ్రీను, సతీష్, శివ, బొచ్చు కృష్ణారెడ్డి, చంద్రమౌళి రెడ్డి పాల్గొన్నారు.

రాజన్న విగ్రహానికి క్షీరాభిషేకం

కంచరపాలెం: జీవీఎంసీ 55వ వార్డు కంచరపాలెం ధర్మానగర్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు నేతృత్వంలో క్షీరాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్ శశికళ, మాజీ కార్పొరేటర్లు, పార్టీ మండల అధ్యక్షులు, నగర నాయకులు, జేసీఎస్ మండల కన్వీనర్లు పాల్గొన్నారు.

■ జీవీఎంసీ 54వ వార్డు 104 ఏరియాలోని జ్యోతినగర్, బాపూజీనగర్, మహారాణి వీధి ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కడితి చిరంజీవి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు కోటకాల కుమార్, అచ్యుత్‌రావు, రాధాకృష్ణ, రమేష్, రాంబాబు, శ్రీను, నమ్మి శంకర్, దిలీప్, ఈశ్వరమ్మ, కడితి రమ, రాజేశ్వరి, దంతేశ్వర్, ఎం.పారేన్న పాల్గొన్నారు.

■ వైఎస్సార్‌సీపీ 46వ వార్డు అధ్యక్షుడు బలిరెడ్డి గోవిందరాజు ఆధ్వర్యంలో కైలాసపురం జంక్షన్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పించి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథి జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్సార్ స్మృతిని గౌరవించాలన్నారు. ఎస్.అప్పారావు, కె.చిన్నా, ఎస్.కృష్ణ, డి.నర్సింగరావు, రామారావు, ఈశ్వరరావు, సీతయ్య, శ్రీను, రాజు, రమణ, అనిల్ శర్మ, నారాయణరెడ్డి, అప్పలరెడ్డి, శ్యామ్ విజయలక్ష్మి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

■ వైఎస్సార్‌సీపీ 47వ వార్డు అధ్యక్షుడు కుంథిరి సుకుమార్ ఆధ్వర్యంలో కప్పరాడలో వైఎస్సార్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు లక్ష్మణరావు, కృపా, రాఘవులు, సురేష్‌కుమార్, రమేష్, కిరణ్, రవీంద్రబాబు, గంగరాజు, గోపి, నాగరాజు, కాంతారావు, కనకరాజు, సాయి, బుల్లిబాబు, సూర్యకుమారి ఉదయ్, రమణమూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

■ 54వ వార్డు కంచరపాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిధి బాపూజీనగర్ మెయిన్ రోడ్డులో రాష్ట్ర అటవీ శాఖ మాజీ డైరెక్టర్ గుజ్జు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్పొరేటర్ బర్కత్ అలీ, సీనియర్ నాయకులు కర్రి రామారెడ్డి, సీరపు దివాకర్‌రెడ్డి, రాంబాబు, రాధాకృష్ణ, దిలీప్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసరావు, శంకర్, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరువలేని సేవలు

మురళీనగర్: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు అన్నారు. వార్డులోని అల్లూరి సీతారామరాజు నగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



51వ వార్డులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ



సీతంపేటలో అల్పాహారం అందిస్తున్న కె.కె.రాజు, గోవింద్



ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న పార్టీ 42వ వార్డు నాయకులు



53వ వార్డులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న బర్కత్ అలీ, గుజ్జు వెంకటరెడ్డి

చరిత్రలో నిలిచే సంక్షేమ పథకాలు

50వ వార్డు మాధవధారలో కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు వేణుగోపాల స్వామి, వి.వెంకటరావు, శివరాం, ఎ.ఎస్.నాయుడు మాస్టర్, పైడి ప్రతాప్, నారాయణ స్వామి, చైతన్య, కృష్ణమూర్తి, కె.పైడితల్లి, నారాయణమూర్తి, టి.రామినాయుడు, టి.ఎస్.రెడ్డి, కె.రఘు, పి.అప్పారావు మాస్టర్, కె.రాజేశ్వరరావు, కె.రాజారావు, ఏవీఎస్ రాజు, సోనీ, సరస్వతి, రేవతి, భవాని, బి.రాంబాబు, రవి, బాబులు, లోవరాజు, కె.మోహన్, రవికుమార్ స్వామి, జగదీష్, టి.దాలినాయుడు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

మహోన్నతుడు వైఎస్సార్

మద్రిపాలెం: జీవీఎంసీ 51వ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తిని వైఎస్సార్ సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పైడి శ్రీనివాసరావు, బుడుమూరు తిరుమలరావు, పొన్నాడ అప్పారావు, పైడి ప్రతాప్, దమయంతి, లక్ష్మణ్, రాణి, నూకరాజు, తదితరులు, అభిమానులు పాల్గొన్నారు.

■ జీవీఎంసీ 53వ వార్డులోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి కార్పొరేటర్ బర్కత్ అలీ పార్టీ, వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు రామలక్ష్మి, పాత్రుడు, హనుమంతు పాల్గొన్నారు.

అనాథ పిల్లల సమక్షంలో నివాళి

మద్రిపాలెం: శ్రీ సింహాద్రి అప్పన్న సమైక్య సభ్యుల ఆధ్వర్యంలో 51వ వార్డు వుడా కాలనీలోని లవ్ అండ్ కేర్ ఫౌండేషన్ ఆవరణలో అనాథ పిల్లల సమక్షంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమైక్య వ్యవస్థాపకుడు సనపల నారాయణస్వామి, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ చేతుల మీదుగా చిన్నారులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. పార్టీ నాయకులు పాతపట్నం రామ్మోహన్‌రావు, పొన్నాడ రాంబాబు, సనపల ధనంజయస్వామి, జామి అన్నాజీ, తమ్మినేని వెంకటరావు, సనపల రమేష్, హరి, సింహాద్రి, రవి, అనాథాశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.



లవ్ అండ్ కేర్ ఆశ్రమంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న అప్పన్న సమైక్య సభ్యులు



54వ వార్డు జ్యోతినగర్‌లో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చిరంజీవి



46వ వార్డులో వృద్ధులకు పండ్లు అందిస్తున్న కటుమూరి సతీష్, గోవిందరాజు



47వ వార్డులో వైఎస్సార్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సుకుమార్



49వ వార్డులో రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అల్లు శంకరరావు



50వ వార్డులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, పార్టీ నాయకులు

క్లుప్తంగా

మహా అన్నసమారాధన



కళింగనగర్‌లో అన్నప్రసాదం వడ్డిస్తున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ

మద్రిపాలెం: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 51వ వార్డు కళింగనగర్‌లో లంబోధర యూత్ ఆధ్వర్యంలో మంగళవారం మహా అన్నసమారాధన నిర్వహించారు. కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

తాటిచెట్లపాలెం: సీతమ్మధారలోని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా 45, 46, 47, 50, 51, 53, 55 వార్డులకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. సుమారు 10 మందికి రూ.6,21,299 చెక్కులను అందించారు. కార్యక్రమంలో 45వ వార్డు కార్పొరేటర్ కంపా హనోకు, మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాల నాయుడు, కూటమి నాయకులు శ్యామలదీపిక, భరణికాన రాజు, పలిశెట్టి అప్పన్న, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్ కల్వర్టు శిథిలం



శ్రీనగర్ రెడ్డి ఆస్పత్రి కూడలిలో విరిగిన డ్రెయిన్ కల్వర్టు

సీతంపేట: రామాటాకీస్ సమీపంలోని శ్రీనగర్ రోడ్డులో రెడ్డి ఆస్పత్రి కూడలి వద్ద డ్రెయిన్‌పై వేసిన ఐరన్ గ్రిల్ తుప్పుపట్టి విరిగిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. విరిగిన డ్రెయిన్ కల్వర్టుపై వాహనాలు ప్రయాణించి ప్రమాదాలకు గురికాకుండా హెచ్చరికగా స్థానికులు కర్రను అడ్డుగా పెట్టారు. సంబంధిత అధికారులు స్పందించి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ మార్గంలో త్వరితగతిన కొత్త గ్రిల్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.


లేని రోడ్డును ఉన్నట్టుగా చూపించి భవన నిర్మాణం



సీతంపేటలో నాలుగు అడుగుల రోడ్డులో నిర్మించిన భవనం

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డు 134 సచివాలయ పరిధిలోని సీతంపేట దుర్గా గణపతి ఆలయ సమీపంలో బాలాజీ అపార్ట్‌మెంట్ ఎదురుగా నాలుగడుగుల సందు చివరలో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టారు. వాస్తవానికి అక్కడ నాలుగడుగుల రోడ్డు ఉండగా.. 30 అడుగుల రోడ్డు ఉన్నట్టు ప్లాన్‌లో చూపించి సెల్లార్, జీ ప్లస్ 2కు అనుమతులు పొందారు. జీవీఎంసీ జోన్ 3 టౌన్ ప్లానింగ్ విభాగం గుడ్డిగా బీపీ నంబర్ 1086/1051/బీ/జెడ్3/ఎస్‌సీఏ/2024తో ప్లాన్ మంజూరు చేసింది. ఫ్లోర్‌కు ఒక యూనిట్ నిర్మిస్తామని ప్లాన్‌లో చూపించి, దానికి విరుద్ధంగా రెండు యూనిట్లు నిర్మించారు. సెట్ బ్యాక్ విడిచిపెట్టకుండా సెల్లార్‌తో కలిపి నాలుగు అంతస్తుల భవనం కట్టారు. రోడ్ వైడెనింగ్ గిఫ్ట్ డీడ్ లేకుండా నిర్మాణం చేపట్టినా.. టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. ఈ అక్రమ నిర్మాణంపై కార్డు వాల్యూపై 30 శాతం అపరాధ రుసుం వసూలు చేయాలని కోర్టు ఆదేశించినప్పటికీ ఇప్పటికీ అమలు కాలేదు. భవిష్యత్‌లో ఏదైనా అగ్నిప్రమాదం సంభవిస్తే రక్షణ చర్యలు ఏవిధంగా చేపడతారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై స్థానికుల నుంచి గ్రీవెన్స్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా.. చర్యలు చేపట్టక పోవడంపై జోన్ టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారి తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

స్కంద గణపతిగా దుర్గాగణపతి



సీతంపేటలో స్కంద గణపతి అలంకరణలో దుర్గాగణపతి

సీతంపేట: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సీతంపేట కూడలిలో కొలువైన దుర్గాగణపతి ఏడో రోజు మంగళవారం స్కంద గణపతి అలంకరణలో దర్శనమిచ్చారు. పరిసర ప్రాంతాల భక్తులు స్వామిని దర్శించి పూజలు చేశారు. ఉదయం ఆలయంలో మహా గణపతి హోమం, మహా అభిషేకం, సహస్ర నామార్చన, అలంకరణ జరిపారు. సాయంత్రం ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. బుధవారం త్రిముఖ గణపతి అలంకారంలో స్వామి దర్శనమిస్తారని ఈవో రమాభాయి తెలిపారు. కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, ఉత్సవ సేవా కమిటీ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కన్నీరు పెట్టించిన వీరబాహుడు..

మంగళవారం సాయంత్రం ఆలయం వద్ద విశాఖ ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ కళాకారులు ప్రదర్శించిన సత్య హరిశ్చంద్ర నాటకం అలరించింది. ముఖ్యంగా వీరబాహు క్యారెక్టర్ ప్రేక్షకులను కన్నీరు పెట్టించింది. నాటకంలో 1వ హరిశ్చంద్రుడిగా ఎం.ఎస్.నాయుడు, 2వ హరిశ్చంద్రుడిగా పురిటి సత్యంనాయుడు, చంద్రమతిగా సత్యశ్రీ, నక్షత్రకుడిగా తిరునగరి శ్రీనివాసరావు, పాలకవచుడు, వీరబాహుడిగా నంది అవార్డు గ్రహీత వంకాయల మారుతి ప్రసాద్ నటించి మెప్పించారు. వారణాశి, కాటిసీను ఘట్టాలు రసవత్తరంగా పండించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ సారిపిల్లి గోవింద్ కళాకారులను సత్కరించారు.



సత్య హరిశ్చంద్ర నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు



వినాయకుడిని దర్శించుకుంటున్న గుజ్జు వెంకటరెడ్డి, కర్రి రామారెడ్డి

రెడ్డి కంచరపాలెంలో అన్నదానం

కంచరపాలెం: జీవీఎంసీ 54వ వార్డు రెడ్డి కంచరపాలెంలో ఫ్రెండ్లీ బాయ్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ముఖ్య అతిథులు రాష్ట్ర అటవీ శాఖ మాజీ డైరెక్టర్ గుజ్జు వెంకటరెడ్డి, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కర్రి రామారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 2 వేల మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు దివాకర్, సాయి, నవీన్ కల్యాణ్, పవన్, సిద్ధు, రాజేష్, రామారావు, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక పందిరిలో మందుబాబుల చిందులు

బాలుడిపై ఇనుప రాడ్‌తో దాడి

తాటిచెట్లపాలెం: అక్కయ్యపాలెంలోని వినాయక పందిరిలో మందుబాబులు రెచ్చిపోయారు. మద్యం మత్తులో పదహారేళ్ల కుర్రాడిపై ఇనుప రాడ్‌తో దాడిచేశారు. ఈ సంఘటనపై బాలుడి బంధువులు నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా.. అక్కయ్యపాలెం రామకృష్ణానగర్‌లో స్థానిక యువకులు వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి పందిరిలో పడుకునేందుకు వినయ్ అనే బాలుడు అక్కడికి వచ్చాడు. రాత్రి నిద్రించే సమయంలో పందిరి ఎదురుగా మద్యం తాగుతున్న విఘ్నేశ్వరరావు, అతడి సోదరుడు వినయ్‌తో గొడవపడి ఇనుప రాడ్‌తో దాడి చేశారు. తీవ్ర రక్తస్రావమై కింద పడిపోయిన వినయ్‌ను స్థానికులు, కుటుంబ సభ్యులు కేజీహెచ్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించారు. వినయ్ తండ్రి స్థానికులతో కలిసి పోలీసులు ఫిర్యాదు చేశారు.

23 వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

ఎంవీపీ కాలనీ : టీటీడీ ధర్మప్రచార పరిషత్ విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23 వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంవీపీలోని కార్యాలయ సిబ్బంది వెల్లడించారు. టీటీడీ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల పేరిట విశాఖ, అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లోని దేవాలయాల్లో పలువురు ఆధ్యాత్మికవేత్తల భజనలు, ఉపన్యాసాలు, కుంకుమార్చనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 2 నుంచి 23 వరకు వీటిని నిర్వహిస్తామని, వివరాలకు ఎంవీపీ కాలనీలోని టీటీడీ ధర్మప్రచార పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

బురదమయంగా రహదారులు





అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్‌లో గోతులు, బురదతో నిండిన రహదారులు

- శ్రీనివాసనగర్‌లో అడుగు పెట్టలేనంతగా తయారైన రోడ్లు
- జారి పడుతున్న వాహన చోదకులు

సీతంపేట: ఆ ప్రాంతంలోని రహదారులను చూస్తే ఏదో మారుమూల గ్రామంలో అనుకుంటే బురదలో కాలేసినట్టే. నగరం నడిబొడ్డున గల రహదారుల దుస్థితికి అవి అద్దం పడుతున్నాయి. అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్‌లోని సుపథ స్కూల్ వద్ద రహదారులు దారుణంగా మారాయి. గోతులు, బురదతో నిండి వాహనాలు, కనీసం పాదచారులు కూడా అడుగు పెట్టలేనంత అధ్వానంగా మారాయి. ఈ మార్గంలో 24/7 తాగునీటి సరఫరా కోసం మూడు నెలలుగా అమృత్ పనులు జరుగుతున్నాయి. తవ్విన మట్టి రోడ్డుపై పేరుకుపోవడం, వర్షాలు కురవడం, పైప్‌లైను లీకులతో రహదారులు బురదమయంగా తయారయ్యాయి. ఈ రహదారులపై వాహన చోదకులు జారి పడుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి పనులు త్వరితగతిన పూర్తి చేసి రహదారులను పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ హరేందిర ప్రసాద్

పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

మహారాణిపేట: జిల్లాలో కొత్తగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తామని కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఔత్సాహికులకు 18 ప్రభుత్వ శాఖల అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి.ఆదిశేషు, సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పవిత్రోత్సవాలు ప్రారంభం



పవిత్రాలకు పూజలు చేస్తున్న అర్చకులు

డాబాగార్డెన్స్: ఉత్తరాంధ్ర కల్పవల్లి, విశాఖ వాసుల ఆరాధ్య దైవం కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం సాయంత్రం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, మృత్సంగ్రహణం, అంకురారోపణ, నీరాజన మంత్ర పుష్పం జరిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె.శోభారాణి, పర్యవేక్షణాధికారి కనకరాజు, దాత సుంకర రవీంద్ర, వేదపండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి లక్ష కుంకుమార్చన..

కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో జరిగిన లక్ష కుంకుమార్చనలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.10 వేలు చెల్లించినచో వారి తరపున నలుగురు దంపతులు పాల్గొనవచ్చని ఆలయ ఈవో కె.శోభారాణి తెలిపారు.